క్లుప్తంగా

ఓటు హక్కుపై అవగాహన



మాట్లాడుతున్న కోట వెంకట్

మధిర: మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో బుధవారం ఓటు హక్కు వినియోగం, సీ విజిల్ యాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ, రాష్ట్ర ప్రోగ్రాం కో-ఆర్డినేటర్లు కోట వెంకట్, కన్నెపోగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు. మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటు హక్కు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఓటు ఉపయోగించుకునే విధానం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ఓటు హక్కు భావితరాల భవిష్యత్‌ను మారుస్తుందని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మద్యం, డబ్బు ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని సూచించారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే 1950 టోల్ ఫ్రీ నంబర్‌కు కానీ, సీ విజిల్ యాప్‌లో కానీ ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ సదస్సులో యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవ వేడుకలు



భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని ఎన్టీఆర్‌లోని శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయం వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి, ముత్యాలమ్మతల్లి, సుబ్రమణేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

మధిర: పట్టణంలోని మెయిన్ రోడ్‌లో ఉన్న వినాయకుడి గుడి వద్ద బుధవారం పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రేగళ్ల బ్రహ్మారెడ్డి, సునీత దంపతులు పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అన్నారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అన్నదాన కమిటీ నిర్వాహకులు కోనా జగదీష్, నాగేశ్వరరావు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం



నేత్రాలను సేకరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

పెనుబల్లి: మండలంలోని వీయంబంజర్‌కు చెందిన మహాలక్ష్మి మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులకు సప్తపది లయన్స్‌క్లబ్ నేత్రదానం అవగాహన కల్పించారు. దీంతో కుటుంబ సభ్యుల అంగీకారంతో మహాలక్ష్మి నేత్రాలను సేకరించి ఖమ్మం నేత్రనిధికి అందజేసినట్లు క్లబ్ అధ్యక్షుడు నాళ్ల జయరాం తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ ఎస్‌కె అబ్దుల్ సలాం, వైస్ ప్రెసిడెంట్ లయన్ యస్.అనంత్, నేరేటి బాబురావు, ఎస్‌కె చాంద్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభం



ఎర్రుపాలెంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఏడీఈ అనురాధ

ఎర్రుపాలెం: విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు మండలకేంద్రంలో ఆరు 100కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు మధిర విద్యుత్ ఏడీఈ అనురాధ, స్థానిక విద్యుత్ ఏఈ జి.అనూష తెలిపారు. బుధవారం మండలకేంద్రంలోని రింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వారు లాంఛనంగా ప్రారంభించారు. గ్రామాల్లో వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన మేరకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్స్ టీనా, లావణ్య, లైన్ ఇన్స్‌పెక్టర్ మౌలాలి, జేఎల్ఎంలు వంశీ, క్రిష్ణయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైరా మున్సిపాలిటీలో.. తాగునీటి కటకట

- పగిలిన మెయిన్ పైపులైన్
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



పగిలిన భగీరథ పైపులైన్ పరిశీలిస్తున్న మున్సిపాలిటీ కమిషనర్ సీహెచ్ వేణు

వైరా: ఒకవైపు ఎండలు మండిపోతుండడం.. మరోవైపు రిజర్వాయర్‌లో నీటి లభ్యత లేకపోవడంతో తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. ప్రధానంగా వైరా రిజర్వాయర్ నుంచి మున్సిపాలిటీకి, కొణిజర్ల మండలంలో మరో నాలుగు గ్రామాలకు తాగునీరు అందించే మెయిన్ పైపులైన్ పగిలిపోవడంతో సుమారు 20 వేల మందికి తాగునీటికి ఇబ్బందులు తలెత్తాయి. రిజర్వాయర్‌లో ప్రస్తుతం 7.9 అడుగులకు రిజర్వాయర్ నీటి మట్టం చేరింది.

మరమ్మతులకే సమయం..

రిజర్వాయర్ నుంచి సరఫరా అయ్యే మిషన్ భగీరథ పైపులైన్ పగిలిపోతే.. దాని మరమ్మతులకే సమయం పడుతుంది. రెండు రోజుల క్రితం రిజర్వాయర్ నుంచి కొణిజర్ల మండలానికి వెళ్లే పైపులైన్ పగిలిపోవడంతో మిషన్ భగీరథ సిబ్బంది మరమ్మతుల పేరుతో కాలయాపన చేస్తున్నారు. పైపులైనుకు సంబంధించిన మెటీరియల్ కూడా స్థానికంగా లభ్యం కాక ఆటంకం ఏర్పడుతుంది. మరోవైపు మున్సిపాలిటీలో జనాభాకు అనుగుణంగా ట్యాంకుల నిర్మాణం జరగకపోవడంతో నీటి విలువ చేసుకునే అవకాశం లేకపోతుంది. ప్రధానంగా మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 6 ట్యాంకులు ఉన్నప్పటికీ వేసవిలో నీటి వినియోగం పెరుగుతుండడంతో తాగునీరు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది.

ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు..

మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డు బీసీ కాలనీ, 20వ వార్డు శాంతినగర్, 16వ వార్డు దిద్దిపూడి, లాలాపురం, పల్లిపాడు, 17వ వార్డు పల్లిపాడు, 18, 19వ వార్డులు లాలాపురం వార్డుల ప్రజలు అలాగే కొణిజర్ల మండలంలోని బస్వాపురం, లింగగూడెం, చిన్నమునగాల, పెద్దమునగాల, గోపవరం, కొండవనమాల, కాసారం, బొట్లకుంట, పెద్దగోపతి గ్రామాల ప్రజల కూడా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



మున్సిపాలిటీ పరిధిలో పగిలిన పైపులైన్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ప్రత్యామ్నాయం లేకనే..

మున్సిపాలిటీ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో ఇటు ప్రజలకు.. అటు పశువులకు నీళ్లు అందడం లేదు. తాగునీటి సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. కింది స్థాయిలో తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. మరోవైపు మున్సిపాలిటీ సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉండడంతో సమస్యలు అధికమవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్ భద్రత అందరి బాధ్యత

విద్యుత్ భద్రతా వారోత్సవాలు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఈఈ, తదితరులు

సత్తుపల్లిటౌన్: ప్రమాదాలు జరగకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కోసం ఉద్యోగులు భద్రత నియామాలు పాటించాలని సత్తుపల్లి డీఈఈ ఎల్.రాములు సూచించారు. సత్తుపల్లిలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన విద్యుత్ భద్రత వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం డీఈఈ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని, ఇదే సమయాన రక్షణ చర్యలు పాటించాలని తెలిపారు. అంతేకాక నాణ్యమైన విద్యుత్ పరికరాలు వాడేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం సిబ్బందికి రక్షణ పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ ప్రసాద్‌బాబు, ఏఈలు శరత్, సుజాత, అనిల్, అంకారావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దగోపతి విద్యుత్ సబ్ డివిజన్‌లో..



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఏడీఈ తిలక్, సిబ్బంది

కొణిజర్ల: విద్యుత్‌శాఖలో పనిచేసే సిబ్బంది విధి నిర్వహణలో ప్రమాదాలు జరగకుండా ముందే జాగ్రత్త పడాలని ఏడీఈ ఎల్.తిలక్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దగోపతి విద్యుత్ సబ్ డివిజన్‌లో విద్యుత్ భద్రతా వారోత్సవాలు నిర్వహించి వాల్‌పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ సబ్ స్టేషన్ల ఏఈలు రాయల సురేష్, సుంకర స్వాతి, వెంకన్న, ఉమామహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ చంద్రమౌళి, అధికారులు

తల్లాడ: పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించి, ఎన్నికలు సజావుగా జరిగేలా సిబ్బంది కృషి చేయాలని తల్లాడ ఎంపీడీఓ ఎం.చంద్రమౌళి అన్నారు. బుధవారం తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద టెంట్లు, కుర్చీలు, తాగునీరు, కూలర్లు, ఇతర సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి రూ.2,000 చొప్పున 57 పోలింగ్ కేంద్రాలకు కలిపి రూ.1,14,000లను అందించారు. ఈ సదర్భంగా ఉచిత రవాణా పోస్టర్లు ఆవిష్కరించారు. దివ్యాంగులకు, వృద్ధులకు ఉచితంగా ఆటో రావాణ సౌకర్యం కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కె.శ్రీదేవి, వైద్యాధికారి రత్నమనోహర్, ఎంఈఓ ఎస్.దామోదరప్రసాద్, ఏపీఓ కోటయ్య పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ముదిగొండ: మండలంలోని గంధసిరి, ముదిగొండ, సువర్ణాపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎంపీఓ పెగళ్లపాటి సూర్యనారాయణ బుధవారం ఆయన పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లోని వసతులను ఆయన పరిశీలించారు. ఓటర్లకు ఇబ్బంది కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

కొణిజర్ల: మతోన్మాద ఫాసిస్టు బీజేపీ, దాని మిత్ర పక్షాలను ఓడించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ వైరా డివిజన్ నాయకుడు పాశం అప్పారావు అన్నారు. ఈ మేరకు బుధవారం పార్టీ రాష్ట్ర కమిటీ ప్రచురించిన కరపత్రాలను ఆయన మండలంలోని రామనరసయ్యనగర్‌లో ఇంటింటికీ పంచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజలను నిలువు దోపిడీ చేస్తుందన్నారు. 2014లో లీటర్ పెట్రోల్ ధర రూ.65 ఉండగా.. ప్రస్తుతం రూ.110కి చేరిందన్నారు. కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం మరోసారి వస్తే దేశంలో ప్రజాస్వామ్యం అంతంకావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి తడికమళ్ల సీతారాములు, నాయకులు శివ, సోములు, లక్ష్మణ్, కృష్ణ, రమేష్, బాబు, నరసింహారావు, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవాలి

చింతకాని: దివ్యాంగ పిల్లల కోసం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఫిజియోథెరపిస్ట్ వల్లూరి వసంత తెలిపారు. మండలంలోని కొదుమూరు ఉన్నత పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ పిల్లలకు బుధవారం ఫిజియోథెరపీ వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫిజియోథెరపీ సేవలతో పిల్లల్లో శారీరక, మానసిక పరిపక్వత కనబడుతుందని.. పాక్షిక పక్షవాతం, శారీరక అంగ వైకల్యం కలిగిన పిల్లలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరమైన వారికి సహాయ పరికరాలను అందజేయటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఐఈఆర్పీలు కేఎస్ కృష్ణారావు, భూక్యా దస్లీ, అంగన్‌వాడీ టీచర్ గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

నామ నాగేశ్వరరావును గెలిపించాలి



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మధిర: ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావుని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని నామ కుమారుడు పృథ్వీ తేజ, అల్లుడు ముత్తవరపు వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం మధిర మున్సిపాలిటీలోని 4, 13వ వార్డుల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా జిల్లా రాజకీయాల్లో ఉంటూ, ప్రజాసేవతో మీ అందరివాడిగా ఉన్న నామ నాగేశ్వరరావుని మరోసారి గెలిపించి పార్లమెంట్‌కి పంపించాలన్నారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కనుమూరి వెంకటేశ్వరరావు, నాయకులు మొండితోక జయాకర్, సహకార సంఘం అధ్యక్షుడు బిక్కి కృష్ణప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, పట్టణ పార్టీ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, కౌన్సిలర్స్ అప్పారావు, ఇక్బాల్, నాయకులు నాగేశ్వరరావు, హరీష్ బాబు, రామన్, వాసిరెడ్డి ప్రసాద్, ఓంకార్, శ్రీనివాసరావు, నాగబాబు, జెవి రెడ్డి, శివ, జగన్, ఇందిర, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

కలిసికట్టుగా పని చేయండి



కాంగ్రెస్‌లో చేరిన వారితో డాక్టర్ మట్టా దయానంద్, నాయకులు

సత్తుపల్లిటౌన్: అందరు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చేలా పని చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడే డాక్టర్ మట్టా దయానంద్ పిలుపునిచ్చారు. పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో బుధవారం వంద కుటంబాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వీరందకీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ చల్లగుళ్ల నర్సింహారావు, గాదె చెన్నారావు, ఎండీ కమల్ పాషా, షరీఫుద్దీన్, అక్కిరెడ్డి, రామకృష్ణ, మానుకోట ప్రసాద్ పాల్గొన్నారు.

రేమిడిచర్లలో..

ఎర్రుపాలెం: మండలంలోని రేమిడిచర్ల, కొత్తపాలెం గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ ప్రత్యేక సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ చెన్నంరాజు పురుషోత్తంరాజు, ఎంపీటీసీ ఎం.వెంకమ్మ, నాయకులు వెంకయ్య, రామదండులు పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, నాయకులు నర్సింహారావు, కృష్ణారావు, శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, రాజీవ్‌గాంధీ, కాంతారావు, చెన్నకేశవరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



బీజేపీలో చేరిన అంబేద్కర్‌నగర్ గ్రామస్తులు

తల్లాడ: మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన పలు పార్టీలకు చెందిన వారు బుధవారం బీజేపీలో చేరారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చల్లా నాగులు, బీజేపీ తల్లాడ మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు ఆధ్వర్యంలో ఖమ్మంలోని పార్లమెంటరీ కార్యాలయంలో బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు తనయుడు వినీత్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడే గుత్తా వెంకటేశ్వరరావు సమక్షంలో.. అంబేద్కర్‌నగర్ మాజీ వార్డు సభ్యుడు వరపర్ల రామారావు, దొడ్డా ప్రభాకర్, కోపల రాజారావు, జినుగు కిరణ్, తంబళ్ల ఆశీర్వాదం, పలు కుటుంబాలు పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

నేలరాలిన మామిడి కాయలు

ముదిగొండ: మండలంలో మగళవారం సాయంత్రం ఈదురుగాలులకు మామిడి తోటల్లోని మామిడికాయలు నేలరాలాయి. పెద్దమండవ, న్యూలక్ష్మీపురంలోని మన్యం కోటయ్య, ఎండీ ఇబ్రహీం లకు 10ఎకరాల్లోని మామిడితోటలోని మామిడి కాయలు నేలరాలాయి. మామిడి కాయలు నేలరాలడంతో నష్టం వాటిల్లిందని ఇరువురు రైతులు తెలిపారు. గోకినేపల్లి, సువర్ణాపురం, న్యూలక్ష్మీపురం, మాదాపురం గ్రామాల్లో ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు విరిగిపోగా.. వాటి స్థానంలో కొత్త స్తంభాలను విద్యుత్ శాఖ ఏఈ మేకపోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం ఏర్పాటు చేశారు.

సంస్థలన్నింటినీ నిర్వీర్యం చేస్తున్న కేంద్రం



బోండాలు వేస్తూ.. ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, పక్కన నాయకులు

వైరా: కేంద్రంలోని మోదీ సర్కారు.. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో నిర్వీర్యం చేస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం వైరాలో.. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మోదీ పదేళ్లకాలంలో తెలంగాణాకు ఇచ్చిందేమి లేదని, మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం మాట్లాడుతూ.. మోదీని గద్దె దించేందుకే ఇండియా కూటమి ఏర్పడిందన్నారు. దేశ వ్యాప్తంగా కూటమికి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకుడు యర్రాబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నాగ సీతారాములు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య, రంగారావు, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల రద్దే బీజేపీ అజెండా



మార్కెట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి

వైరా: ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను రద్దు చేయడమే బీజేపీ అసలైన అజెండా అని ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ.. బుధవారం వైరాలో ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మందకృష్ణ మాదిగ నిజమైన అంబేద్కర్ వాది అయితే బీజేపీకి ఎందుకు కొమ్ము కాస్తున్నారో చెప్పాలన్నారు. ఖమ్మం జిల్లాలో మాదిగలంతా రఘురామరెడ్డికి మద్దతు పలకాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒక్కలగడ్డ చంద్రశేఖర్, వేల్పుల మురళి, స్థానిక నాయకులు పమ్మి అశోక్, మేరుగు రత్నం, రాజు, తడికమళ్ల నాగేశ్వరరావు, సత్యానందం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే..



మాట్లాడుతున్న శ్రీనివాస్

సత్తుపల్లిరూరల్: బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒకటేనని.. గత పది సంవత్సరాలుగా అటు కేంద్రంలోనూ.. ఇటు రాష్ట్రంలోనూ ఈ రెండు పార్టీలు బీసీలకు చేసింది ఏమీ లేదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి మేడేపల్లి కృష్ణమాచారిలు అన్నారు. బుధవారం సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. కులగణన చేస్తుందని దీంతో భవిష్యత్‌తో చట్టసభల్లోకి బీసీలు వచ్చే అవకాశం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగబోయిన పుల్లారావు, సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దుస్సా వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు పామర్తి నాగేశ్వరరావు, నాయకులు రంగారావు, రజక సంఘం టౌన్ అధ్యక్షులు నాగభూషణం, శ్రీను, కమల్ పాషా, ప్రసాద్, శ్రీనివాస్, ఆనంద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి



ఒకటో వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న రామిశెట్టి సుబ్బారావు

సత్తుపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడే రామిశెట్టి సుబ్బారావు కోరారు. బుధవారం సత్తుపల్లి పట్టణంలోని ఒకటో వార్డులో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారుతి బాబురావు, పూచి గోవర్దన్, బోగి వీరాస్వామి, విష్ణువర్ధన్‌రావు, సత్యం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మర్లపాడులో కాంగ్రెస్ నాయకులు..

వేంసూరు: మండలంలోని మర్లపాడులో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ.. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాసరి చంద్రశేఖర్, మండల నాయకుడు అట్లూరి సత్యనారాయణ ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రావి సత్యనారాయణరెడ్డి, వేము రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బోనకల్‌లో పొంగులేటి సతీమణి..

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల, బోనకల్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు, నాగేశ్వరరావు, మురళి, సత్యనారాయణరెడ్డి, షాజహాన్, సైదానాయక్, బండి వెంకటేశ్వర్లు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న పొంగులేటి మాధురి

కల్లూరు: కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించాలని కల్లూరులో మండలంలోని కల్లూరు, గోపాలకుంట, పుల్లయ్యబంజర్ రోడ్, రామానగర్‌లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పసుమర్తి చందర్‌రావు, సత్యనారాయణరెడ్డి, ప్రభాకర్‌రావు, శ్రీను, ఉస్మాన్, యాకూబ్ అలీ, సుబ్బారావు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నాయకులు..

కొణిజర్ల: ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరుతూ.. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నాయకులు ప్రచారం నిర్వహించారు. బుధవారం కొణిజర్లలో వారు ఉపాధిహామీ పని ప్రదేశంలో కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. వద్ద కూలీలను కలిసి ప్రచారం నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని, మతతత్వ రాజకీయం చేస్తుందన్నారు. ప్రజలు హస్తం గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు దొండపాటి రమేష్, నెల్లూరి రమేష్, కొనకంచి మోష, గుర్రం రమేష్, స్వర్ణ రమేష్, గుడివాడ వెంకటేశ్వర్లు, కాశిమళ్ల భాస్కర్, దేవర వెంకన్న, పోతురాజు సురేష్, తాతా వెంకయ్య, యర్రా శ్రీను గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం



ఏన్కూరు: మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఏన్కూరు: బీజేపీని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొవ్వూరి నాగేశ్వరరావు కోరారు. మండల పరిధిలోని భగవాన్‌నాయక్‌తండ, తూతకలింగన్నపేట, అంబేద్కర్ నగర్ కాలనీలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పది సంవత్సరాల పాలనలో దేశం అభివృద్ధి చెందిందన్నారు. మరల బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నల్లమోతుల రమేష్, చింతనబోయిన రాందాస్, గుగులోత్ శశికిరణ్, బింగి నవ్వ తదితరులు పాల్గొన్నారు.

బోనకల్: బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ.. మండలంలో బీజేపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తాళ్లూరి సురేష్, పాపారావు, జిడుగు వెంకటేశ్వర్లు, జంపాల రవి, పరుశురాం, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బోనకల్: ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

పెనుబల్లి: బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావును గెలిపించాలని కోరుతూ.. మండల అధ్యక్షుడు బొర్రా నరసింహారావు, నాయకులు ఇంటింటికీ తిరుగుతూ.. ప్రచారం నిర్వహించారు. మండలంలోని కుప్పెనకుంట్ల, ముత్తగూడెం, తుమ్మలపల్లి, బయ్యన్నగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మరోమారు కేంద్రంలో బీజేపీనే అధికారంలోకి వస్తుందని, మోదీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరసింహారావు, మధుసూధన్‌రావు, భవాని శంకర్, మహేష్, వెంకన్న పాల్గొన్నారు.



పెనుబల్లిలో..